# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






బుధవారం 3 జూన్ 2026 | పేజీలు : 10

# రోడ్డెక్కిన రైతులు



చిన్నకోడూరు,
జూన్ 2: రోడ్డెకే పరిస్థితి తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని రామంచ రైతులు మండిపడ్డారు. సేకరించిన ధాన్యాన్ని మిల్లుకు తరలించాలని మంగళవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని రామంచలోని సిద్దిపేట-సిరిసిల్ల రహదారిపై రైతులు ధర్నా చేపట్టారు. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై చంద్రమోహన్ అకడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా చేస్తే తప్పా అధికారులు స్పందించిన దాఖలాలు లేవన్నారు. సేకరించిన ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించాలన్నా రోడ్డెకే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. మారెట్‌కు తీసుకువచ్చి 40 రోజులు గడుస్తున్నా ధాన్యం సేకరించడంలో ప్రభు త్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం చొరవ తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# గుడిసెలు లేని మెదక్ జిల్లా గా తీర్చిదిద్దాలి



- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- అంగరంగ వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.
- జిల్లా సమైక్య సభ్యులకు 102 కోట్ల 35 లక్షల జంబో చెక్కు ను పంపిణీ చేసిన మంత్రి
- తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు.
- మెదక్ అవతరణ వేడుకల్లో మంత్రి వివేక్ వెంకట్ స్వామి



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మువ్వన్నెల రెపరెపలు**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్2 మండల** కేంద్రమైన కౌడిపల్లి లో మండల పరిధి ఆయా గ్రామ పంచాయతీలలో మంగళవారం రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు .మండల కేంద్రమైన కౌడిపల్లి లో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కృష్ణ ఎంపిడిఓ కార్యాలయం డి ఎల్ పి ఓ సాయిబాబా, ఎంఆర్సి కార్యాలయం వద్ద ఎంఈఓ బాలరాజు, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏడిఏ పుణ్యవతి ,పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద డి ఈ,ఈ రాధిక లక్ష్మి, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం సంగీత, వెటర్నరీ ఆసుపత్రి వద్ద డాక్టర్ ఫర్వీన్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖ అధికారులు మండల గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు పతాకావిష్కరణ చేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో, శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ జహీర్ ఎంపీ ఓ రామారావు ,మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడ శ్రీనివాస్ గుప్తా గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, యువ నాయకులు పోల నవీన్ కుమార్ ,ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు , చిలుముల రాజీ రెడ్డి, సందీప్ కుమార్,లక్ష్మీ శరత్,మాధవి మహేష్, బొంతమ్మ సంగప్ప,ఎప్రశాంత్, దేవేందర్ ,,రమేష్ నాయక్ , నాయకులు పునరీకం గౌడ్ ,రమేష్ గౌడ్, సత్య నారాయణ గౌడ్ రాగుల భూమయ్య పటేల్, రమేష్ ఆయా శాఖల అధికారులు మండల పరిధి గ్రామాలసర్పంచులు ,అంగన్ వాడీ టీచర్లు, పాల్గొన్నారు

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**ప్రజాపాలన ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ**

**సంక్షేమ పథకాలు ప్రతి పేద గడపకు చేరాలి**

**మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా**




**ప్రజా జ్యోతి రేగోడు( మే 02):** రేగోడ్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవరణలో మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా రాష్ట్ర అవతరణ వేడుకల్లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ తెలంగాణ రాష్ట్ర అవతర ఉత్సవాల శుభ సందర్భంగా ప్రజలందరికీ మా పాలకవర్గం తరుపున శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ మరియు మన నాయకుడు దామోదర రాజనర్సింహా కీలక పాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజాపాలన ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని, రాష్ట్ర ప్రజలందరూ ప్రభుత్వ పనితీరుపై సంతృప్తిగా ఉన్నారని అన్నారు. మన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నేది రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహా గారి ఆధ్వర్యంలో రేగోడ్ మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షుడు మన్నే భాస్కర్, రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు, ఏఎంసి డైరెక్టర్లు ఫాజిల్, శ్రీధర్ గుప్తా, మాజీ ఎంపీటీసీ మన్నే నరేందర్, ఉప సర్పంచ్ ధనలక్ష్మి మల్లికార్జున్, నాయకులు చిద్రే కృష్ణ, గొల్ల భాస్కర్, చక్రపాణి, మహేష్, శివ కుమార్, రమేష్ చారి, రమేష్, కె. శంకర్ చారి, ఎం.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 2వ** తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుగుల గంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పరాయపాలనలో దగాపడ్డ తెలంగాణ విముక్తికై విద్యార్థులు, సకల జనులు, యువకులు, అన్ని వర్గాల ప్రజల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి అప్పటి యూపీఏ చైర్పర్సన్, శ్రీమతి. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని తెలిపారు. కవులు, కళాకారులు, మేధావుల కృషి గర్వించదగ్గదని, అమరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కానుక రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్. దొంతి నరేష్ గౌడ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ తుడుపునూరు చంద్రపాల్ , మాజీ వైస్ చైర్మన్. రాగి అశోక్ , కౌన్సిలర్లు ఎండి మనసూర్ , గంట సంపత్ , శివరామకృష్ణ , అవారి రాజశేఖర్ , ఎండి గౌస్ , శశాంక్ , శ్రీమతి హరిత నర్సింగ్ రావు , అరుణ సిద్ద రాములు , రాజప్ప మల్లేష్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు. ఎండి హఫీజ్ మొల్సాబ్ , నాయకులు ఆంజనేయులు గౌడ్ , దేవుల నాయక్ , బాలరాజు యాదవ్ , మహమ్మద్ సమ్మి , వస్త్రాగంలో బాలరాజు , కొండ శీను శ్రీమతి దాన్లో భవాని , మహిళా కాంగ్రెస్ నాయకులు స్వరూప , శ్రీమతి రాజేశ్వరి, సయ్యద్ కుమార్ , మైపాల్ , పూసల సంతు , యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ పార్క్‌లోనే మృగశిర చేపల సంత!

**కమిషనర్‌కు వ్యాపారుల వినతి.. సానుకూల స్పందన**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మృగశిర కార్తెను పురస్కరించుకుని పట్టణంలో నిర్వహించే చేపల సంతను ఈ ఏడాది స్థానిక చిల్డ్రన్స్ పార్క్ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని కోరుతూ చేపల వ్యాపారులు, దుకాణదారులు మున్సిపల్ కమిషనర్ సాయికుమార్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ.. ప్రజలకు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్తె నాడు చేపల కొనుగోలుకు ప్రజలు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున.. ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# త్యాగాల చరిత్రకు విముక్తి కల్గించింది అధినేత కేసీఆర్

## అవమానాల అధ్యాయానికి ముగింపు పలికిన రోజు

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో

## బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్

## గుప్తా, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి), జూన్ 02 :** త్యాగాల చరిత్రకు విముక్తి కల్గించింది బి ఆర్ ఎస్ అధినేత కేసీఆరే నని బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి లు అన్నారు. ంంగళవారం అవమానాలమండల కేంద్రమైన కొల్చారంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాయానికి ముగింపు పలికిన రోజు.. స్వాతంత్రం పొందిన దేశంలోనే పిడికెడు ఆత్మగౌరవం కోసం, కసికేడు నీళ్ల కోసం కొన్ని ఉద్యోగాల కోసం, మళ్లీ స్వాతంత్ర్య సమరమే చేసిన నేల తెలంగాణ అడుగడుగునా అవమానాలను భరించి అన్నచివేతల కింద నలిగి, అణగదొక్కబడి, ఆస్తిత్వం కోసం తపించి, అగ్నిజ్వాలలై రగిలి, అగ్నిపర్వతం లాంటి ఉద్యమాన్ని సృష్టించిన నేల తెలంగాణ, ఆ ఉద్యమ గర్భము నుంచి పురుడు పోసుకున్న ప్రజారాజ్యం తెలంగాణ, త్యాగాల రక్తంతో పుట్టిన నేల తెలంగాణ ఆత్మగౌరవ పతాకంగా ఎగిసిన నేల తెలంగాణ అని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి లు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా . అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ సంక్షేమం కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సకాలంలో ఎరువులు సరఫరా చేయలేక, రుణమాఫీ చేయలేక రైతు బరోసా డబ్బులు ఇవ్వలేక ధాన్యం కొనుగోలు చేయలేక ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పనితీరు మార్చుకోకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల పక్షంగా ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మోహన్, స్వర్ణలత విజయ్, కొల్చారం ఉప సర్పంచ్ గోపిరాణి, మాజీ సర్పంచ్ అక్కం గారి శ్రీధర్ గౌడ్, రంగంపేట సహకార సంఘం ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, జిల్లా నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ కరెంట్ రాజా గౌడ్ ,చిట్యాల యాదయ్య, నంగునూరు గౌరీ శంకర్ , సాయిని సిద్ధి రాములు, దండు ప్రశాంత్ తేజ , మాజీ సర్పంచ్ గోదావరి, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుద్దాం: ఎమ్మెల్యే

**కాంగ్రెస్ నయవంచన పాలనపై గులాబీ దళం ఆగ్రహం**

**సునీతరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రాణాలను పణంగా పెట్టి కేసీఆర్ సాధించిన స్వరాష్ట్రాన్ని, తెలంగాణ వ్యతిరేక శక్తుల నుంచి కాపాడుకోవడానికి ఆయన నాయకత్వాన్ని మరింత బలపరచాలని స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సాపూర్‌లోని తన కార్యాలయంలో ఆమె ముఖ్య నాయకులతో కలిసి గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శ్రేణుల చేత అస్తిత్వ రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశాబ్ద కాలంలో కేసీఆర్ అత్యంత సంపన్నమైన, సస్యశ్యామలమైన ప్రగతిశీల తెలంగాణను నిర్మిస్తే.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతాంగంతో పాటు అన్ని వర్గాలు కుదేలయ్యాయని మండిపడ్డారు. మహోన్నత చరిత్ర కలిగిన ఈ పవిత్ర నేల ఆత్మగౌరవాన్ని రక్షించుకోవడానికి, మళ్లీ కేసీఆర్ సారథ్యంలోనే బంగారు తెలంగాణ పునర్నిర్మాణం సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. స్వరాష్ట్ర రక్షణ కోసం బీఆర్ఎస్ శ్రేణులంతా మనసా, వాచా, కర్మణా నిరంతరం ఉద్యమించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మన్ దేవేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్,మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నహీముద్దీన్,మండల అధ్యక్షుడు భోగ శేఖర్, పట్టణ అధ్యక్షుడు పంబల బిక్షపతి, కౌన్సిలర్లు బాల్ రెడ్డి, బుల్లెట్ రాజు, మోహిజుద్దీన్, సీనియర్ నాయకులు సత్యం గౌడ్, నాయకులు సంతోష్ రెడ్డి, రింగుల ప్రసాద్, షేక్ హుస్సేన్, ఆంజనేయులు గౌడ్, విఠల్ గుప్తా, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యా వికాసానికి స్కై బాట



నర్సాపూర్/హత్నూర (ప్రజాజ్యోతి) పల్లెటూరి పిల్లలకు అంతరాజతీయ స్థాయి డిజిటల్ విద్యనందిస్తూ, వారి భవితకు వెలుగులు నింపేందుకు 'స్కై ఆర్గనైజేషన్' సాగిస్తున్న కృషి అభినందనీయం. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని కొనియాల్ గ్రామంలో నూతన ట్యూషన్ సెంటర్‌ను సర్పంచ్ సుజాత సత్యం, సంస్థ వ్యవస్థాపకుడు షేక్ మహబూబ్ కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ విద్యార్థుల నైపుణ్యాల పెంపే ధ్యేయంగా వినూత్న ఆలోచనలతో స్కై ఆర్గనైజేషన్ ముందుకు సాగుతోంది. గత ఏడాది ఫిబ్రవరి 14న గుండ్ల మాచునూర్ గ్రామం నుంచి ఈ సంస్థ ప్రస్థానం ప్రారంభమైంది. పల్లెటూరి పిల్లలకు ఏఐ, డిజిటల్ చదువులు, కంప్యూటర్లు, ఒలింపిక్ క్రీడలు, మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో శిక్షణ ఇస్తూ అండగా నిలుస్తోంది. డిజిటల్ అప్ రన్నింగ్ ప్లాట్‌ఫామ్, ఫుడ్ స్టేషన్ వంటి వినూత్న ప్రాజెక్టులతో పల్లెల అభివృద్ధికి తోడ్పడుతున్న స్కై సేవా దృక్పథాన్ని స్థానికులు విశేషంగా కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కొల్చారం తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శ్రీనివాసాచారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగం, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, పోలీస్ స్టేషన్లో ఎస్సై మహమ్మద్ మహినుద్దీన్, గ్రామపంచా యతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దేవన్న గారి శేఖర్, రంగంపేటలో ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు ఉపేందర్ రెడ్డి, సహకార సంఘం వద్ద ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అరిగే స్వర్ణలత విజయ్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అగ్ని వీరుకు ఎంపికైన మండల వాసి.



**అల్లాదుర్గం జూన్ 02 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామానికి చెందిన గణేష్ భారత సైన్యంలో అగ్ని వీర్ కు ఎంపికయ్యారు. దేశానికి సేవ చేయడానికి అగ్ని వీర్ ఎంపిక కావడం పట్ల, గణేష్ తల్లిదండ్రులు గ్రామస్తులు, ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గడి పెద్దాపూర్ వాలీబాల్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ ను ఘనంగా సన్మానించారు. కఠోర శ్రమ ,పట్టుదలతో ఈ ఘనత సాధించిన గణేష్ను అభినందిస్తూ దేశ సేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందీ ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని జక్కపల్లి మోడల్ స్కూల్, కళాశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు హిందీ బోధించడానికి తాత్కాలిక ప్రాతిపదికన ఉపాధ్యాయుని నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఎడ్ లేదా హెచ్‌పీటీ అర్హత కలిగి, బోధనా అనుభవం ఉన్న అభ్యర్థులను డెమో ద్వారా ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఈ నెల 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9963699095 నంబరులో సంప్రదించాలని కోరారు.

## అమరవీరుల త్యాగాలకు నివాళిగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 02 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెల్దుర్తి పట్టణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు కలిసి జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ప్రజల శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ గీతాలాపన, మిఠాయిల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ సాధించిన ప్రగతి, అభివృద్ధి పథంలో సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ అధికారులు, ఉద్యోగులు రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# గుడిసెలు లేని మెదక్ జిల్లా గా తీర్చిదిద్దాలి

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**అంగరంగ వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.**

**జిల్లా సమైక్య సభ్యులకు 102 కోట్ల 35 లక్షల జంబో చెక్కు ను పంపిణీ చేసిన మంత్రి**

**తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు.**

**మెదక్ అవతరణ వేడుకల్లో మంత్రి వివేక్ వెంకట్ స్వామి**















**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 02:** ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర కార్మిక ఉపాధి,శిక్షణ, పరిశ్రమలు, గనుల భూగర్భ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వెంకట స్వామి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రాష్ట్ర కార్మిక ఉపాధి,శిక్షణ, పరిశ్రమలు, గనుల భూగర్భ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వెంకట స్వామి జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలకు మంత్రి హాజరై తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరుల కు ఘనమైన నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపా యాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు పారదర్శక, జవాబుదారీ తనంతో కూడిన పాలన అందిస్తూ ప్రతి కుటుంబా నికి అభివృద్ధి ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మా ణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐక్యత, సౌభ్రాతృత్వంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపుని చ్చారు.జిల్లా మహిళా సంఘాలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమైక్య సభ్యులకు 102 కోట్ల 35 లక్షల జంబో చెక్కు ను మంత్రి మహిళలకు అందించారు .శంకరం పేట (ఆర్) మండలం గరిపల్లి గ్రామానికి చెందిన వారికి 5 మంది లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత మంజూరి పత్రాలు అందించారు. గుడిసెలు లేని మెదక్ జిల్లా గా తీర్చి దిద్దాలన్నారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను మంత్రి అభినందించి , మెమెంటో లు అందజేశారు. వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఎగ్జిబిషన్ ను మంత్రి పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పి శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ,మున్సిపాలిటీ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,గ్రంథాలయల చైర్మన్ సుహాసిని రెడ్డి, ఆర్డీవో రమాదేవి, ప్రజా ప్రతినిధులు, స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరులను మరువలేం





తెలంగాణ సాధన నుంచి అభివృద్ధి వరకు కేసీఆర్ పాత్ర మరువలేనిది.

మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్న ప్రజలు

అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి..

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటం ఉన్నాయని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాధన నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని చెప్పారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మెదక్ జిల్లా శంకరంపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నెల నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2001లో కేసీఆర్ గులాబీ జెండా ఎగురవేసి ప్రత్యేక తెలంగాణ సాధన లక్ష్యంగా ఉద్యమాన్ని ప్రారంభించారని, "తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో 14 సంవత్సరాల పాటు నిరంతర పోరాటం సాగించారని గుర్తు చేశారు.అహింసా మార్గంలో ఉద్యమాన్ని నడిపిస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఉద్యమ కాలంలో ఎన్నో కష్టాలు, అవమానాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పోరాడి రాష్ట్రాన్ని సాధించారని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతాచారి సహా అనేక మంది యువకులు ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఎదిగిందని చెప్పారు. 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించి నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే చెందుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో కేసీఆర్ పాలన తిరిగి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల సమస్యలపై దృష్టి సారించి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని, గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, పలు గ్రామాల సర్పంచ్ లు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ విజయవంతం చేసిన ఖేడ్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు అవార్డు




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 2:** విద్యార్థుల్లో సృజనాత్మకత, పర్యావరణ అవగాహన మరియు సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన వేసవి శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు నారాయణఖేడ్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ, సైన్స్ మరియు టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ చేతుల మీదుగా జెడ్పీహెచ్ఎస్ నారాయణఖేడ్ ప్రధానోపాధ్యాయుడు మన్మధ కిషోర్ మరియు ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ ఆచార్య అవార్డును అందుకున్నారు.ఈవేసవి సెలవుల సందర్భంగా నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు యోగా, క్రీడలు, చిత్రలేఖనం, సంగీతం, సాహిత్యం, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. పర్యావరణ గీతాలు, స్కిట్‌లు, వినూత్న ఆటల ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పరిరక్షణపై చైతన్యం పెంపొందించడంలో పాఠశాల విశేష కృషి చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల కృషిని అభినందిస్తూ, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఈవో శంకర్, డీసీఈబీ కార్యదర్శి లింబాజీ, డీఎస్‌వో సిద్దారెడ్డి, ఎన్‌జీసీ కోఆర్డినేటర్ మాధవరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట వ్యవసాయ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**అందోలు, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగిపేట డివిజన్ వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడీఏ రమాదేవి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి ముఖ్యులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీహరి, ఏఈవోలు శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, అజ్మత్ పాషా, ఆత్మ కమిటీ డైరెక్టర్లు చిట్యాల మధు, పోతిరెడ్డిపల్లి అశోక్, రొయ్యల శ్రీనివాస్, మహమ్మద్ వాహిద్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా నిర్వహించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలంగాణ పోరాట మలిదశ ఉద్యమకారులచే

ఫోటో ఉంది



**హత్నూర 2 జూన్ (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని దౌల్తాబాద్ చౌరస్తాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని దౌల్తాబాద్ చౌరస్తాలో మలిదశ ఉద్యమకారుల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చౌరస్తాలో ఉన్న భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ మరియు తెలంగాణ తల్లి విగ్రహాలకు మలిదశ ఉద్యమకారుల కమిటీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి మలిదశ ఉద్యమకారుల కమిటీ అధ్యక్షులు చెన్న నరసింహులు, ఉపాధ్యక్షులు భట్టు మారుతి రాజు నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాలు, మలిదశ ఉద్యమకారుల సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాకారమైందని గుర్తుచేశారు.అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందినప్పుడే నిజమైన తెలంగాణ సిద్ధిస్తుందని వారు పేర్కొన్నారు.ఈ ఘన నివాళులర్పించిన వారిలో కమిటీ నాయకులు బేగరి మల్లేశం,ఎండి జహీర్,ఏర్పుల రాజు బండగల్ల నరసింహులు, మన్నే మహేష్ కుమార్ లతో పాటు స్థానిక ఉద్యమకారులు,ప్రజలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






-జాతీయ పతాకాలను ఆవిష్కరించిన ఎంపీ, ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పలు కార్యాలయాలు, ప్రాంగణాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఉదయం నుంచే పండుగ వాతావరణంలో సాగిన కార్యక్రమాల్లో భాగంగా మొదట సబ్ కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయ ప్రాంగణాల్లో సబ్ కలెక్టర్ ఉమా హారతి, మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతి జాతీయ జెండాలను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నివాసం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కూడా జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి సాధించిన అభివృద్ధిని గుర్తుచేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, మండల శాఖ అధ్యక్షులు గడ్డం జనార్ధన్





**జహీరాబాద్, జూన్ 02(ప్రజా జ్యోతి న్యూస్)**ఏతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని, స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, జహీరాబాద్ (టి ఎన్ జి ఓ) భవనంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మండల శాఖ అధ్యక్షులు గడ్డం జనార్ధన్ అధ్యక్షత వహించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంవత్సరాల తరబడి జరిగిన ఉద్యమాల ఫలితంగా, ఎంతో మంది ఉద్యమకారుల ఆత్మబలిదానం తర్వాత తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ముందు తరం వారికి రాష్ట్ర ఆవిర్భావ సాధకబాధకాలు తెలియ జేయాల్సిన బాధ్యత మనపై ఉంది. మన రాష్ట్రాన్ని అన్ని విధాలా కాపాడుకోవాల్సిన అవసరం ఈ తరం వారిదే" అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవతరణ దినోత్సవం సందర్భంగా హెల్త్ కార్డులకు సంబంధించిన మార్గదర్శకాలతో కార్డులను జారీ చేయడం హర్షించదగిన విషయమని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న (1) బి.చంద్రశేఖర్ మండల శాఖ కోశాధికారి (2) బసవరాజు ఇబ్రహీంపూర్ రాష్ట్ర కౌన్సిలర్ బి.నారాయణ రెడ్డి జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు, ముఖ్య అతిథి, జి.చంద్రశేఖర్ సంఘం సలహాదారులు, ఎస్. నరసింహులు, రాందాస్, మహమ్మద్ గౌరీ, మల్లేశం, యండి యాకూబ్, నరసింహ రెడ్డి, రాచయ్య, ధర్మయ్ నరసింహారెడ్డి ఎన్మితల,యండి వహీద్, యండి ఇసుఫ్, రామ్మోహన్ రావు, రాజారావు తదితరులు పాల్గొనడం జరిగింది. ముఖ్య అతిథి ప్రసంగం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు, యోగ గురువు బి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, "జీవితంలో ప్రశాంత చాలా అవసరం. ప్రభుత్వాలు మనకు రావాల్సిన డిఎ, పి ఆర్ సి చల్లించకపోవడం ఉద్యోగులకు కొంత ఇబ్బందికరమే అయినా, ఎలాంటి ఆందోళన చెందకుండా సంతృప్తికరమైన వాతావరణంలో మిగిలిన జీవితాన్ని గడపాలి" అని సూచించారు. రాష్ట్ర కౌన్సిలర్ ప్రసంగం: బసవరాజు ఇబ్రహీంపూర్ మాట్లాడుతూ, హెల్త్ కార్డుల విషయంలో రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వంతో చర్చలు జరుపుతోందని తెలిపారు. భార్యాభర్తల్లో ఎవరో ఒకరి నుండే హెల్త్ కార్డు రుసుము వసూలు చేయాలి, ఓపి పేషెంట్ల చికిత్సకు గరిష్ట పరిమితి ఉండాలి వంటి మార్గదర్శకాలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. ఎలాంటి ప్రత్యేక విధివిధానాలు లేకుండా ఉద్యోగుల జీతం నుండి 1.5% కోత విధించడం సరైన పద్ధతి కాదని, జేఏసీ నాయకులతో సంప్రదించి కార్పొరేట్ హాస్పిటళ్లలో ఓపి తో పాటు అన్ని సదుపాయాలు లభించేలా ప్రయత్నిస్తామని అన్నారు. సంఘం సలహాదారులు జి. చంద్రశేఖర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని హిందీలో చక్కటి పద్యాన్ని ఆలపించి అందరినీ అలరించారు.

## 51వ సారి రక్తదానం చేసిన డాక్టర్ డి. ఓంప్రకాష్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 2:** అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడడంలో ముందుండే నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ సభ్యుడు డాక్టర్ డి. ఓంప్రకాష్ మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చాడ నారాయణ రెడ్డికి అత్యవసరంగా ఎ- నెగటివ్ రక్తం అవసరమని సమాచారం అందడంతో, డాక్టర్ ఓంప్రకాష్ వెంటనే స్పందించారు. నారాయణఖేడ్ నుండి హైదరాబాద్‌కు వెళ్లి రక్తదానం చేసి రోగికి అండగా నిలిచారు. ఇది ఆయన చేసిన 51వ రక్తదానం కావడం విశేషం. రక్తం అవసరమైన వారికి ఎక్కడ ఉన్నా అక్కడికి చేరుకుని రక్తదానం చేయడం నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ సంస్థ ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ సందర్భంగా డాక్టర్ డి. ఓంప్రకాష్ సేవా స్ఫూర్తిని నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ సభ్యులు అభినందిస్తూ, ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ నిరంతరం సేవలందిస్తున్న ఆయనను పలువురు ప్రశంసించారు.

## పదో తరగతి టాపర్స్ను సన్మానించిన

పిచేర్యాగడి పాఠశాల ఉపాధ్యాయ బృందం



**జహీరాబాద్, జూన్ 02(ప్రజా జ్యోతి న్యూస్)** పదో తరగతి టాపర్స్ సన్మానించిన పిచేర్యాగడి పాఠశాల ఉపాధ్యాయ బృందం సంగారెడ్డి జిల్లా కోహిర మండలం పిచేర్యాగడి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ తృతీయ మార్కులు సాధించిన తాహేర్ పాష, ఝాన్సీ మేరీ, సనా ను పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు రజనీ దేవి, విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను కూడా సన్మానించారు. రజనీ దేవి మాట్లాడుతూ తాహేర్ పాష ట్రిబుల్ ఐటీ బాసరల్లో సీటు వచ్చిందని ఇది మా పాఠశాలకు గర్వకారణం అని తెలియ జేసినారు. ప్రధానోపాధ్యాయులు ట్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థికి నగదు బహుమతి అందజేశారు. గ్రామ సర్పంచ్ అమృతా వీరారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి రిజల్ట్ సాధించడంతో పాటు ట్రిబుల్ ఐటీలో సీటు సాధించడం మా ఊరికి గర్వకారణం అని ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గడ్డం చిన్న, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 2:** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని 7వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు బక్క రాణెమ్మ, మొండి విట్టమ్మలకు మంజూరైన గృహాల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేసి శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నూతన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం సాకారం చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా, పారదర్శకంగా ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణ పనులను ప్రారంభించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బి. రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి, మహేష్ చౌహాన్, సుబుర్, నజీబ్, విజయ్ బుజ్జి, నాయకులు వినోద్ పాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తహేర్ అలీ, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, నగేష్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వార్డు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దుకాణాల ముందు చెత్త వేస్తే చర్యలు తప్పవు: శానిటేషన్ అధికారి శ్రీనివాస్




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 2:** దుకాణాల ముందు చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని నారాయణఖేడ్ మున్సిపాలిటీ శానిటేషన్ అధికారి శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు రాయిపల్లి రోడ్డులో పరిశీలన నిర్వహించగా, పలువురు దుకాణాల ముందు చెత్త పేరుకుపోయినట్లు గుర్తించారు. దీంతో సంబంధిత దుకాణాల యాజమాన్యాల ద్వారా వెంటనే చెత్తను తొలగింపజేశారు. పట్టణ పరిశుభ్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో దుకాణాల ముందు చెత్త వేయడం లేదా చెత్తను నిర్లక్ష్యంగా పారవేయడం గమనించినట్లయితే సంబంధిత యాజమాన్యాలపై మున్సిపల్ నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యాపారులు, ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని ఆయన కోరారు.

# ధర్మ పరిరక్షణకు కోసం కృషి..!





**డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్**
**విశ్వహిందూ మహా సంఘ్ రాష్ట్ర అధ్యక్షునిగా నియామకం**

**జహీరాబాద్, జూన్ 02(ప్రజా జ్యోతి న్యూస్)** సనాతన హిందూ ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం దేవాలయాలు, ఆశ్రమాలు, మఠాలు, పీఠాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమన్వయంతో పనిచేస్తామని విశ్వ హిందూ మహాసంఘ్ భారత్ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు, మహామండలేశ్వర్ డా. సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ తెలిపారు. మఠాధి పతులు, పీఠాధిపతులతో కలిసి ధార్మిక చైతన్యాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మంగళవారం బర్దిపూర్ ఆశ్రమంలో పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సోమేశ్వర శివాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్వ హిందూ మహాసంఘ్ భారత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయోధ్య నుంచి విచ్చేసిన వేదాంత గోవిందా చార్యులు, ఇతర పీఠాధిపతులతో కలిసి ఆయనను సన్మానించి నియామక పత్రాన్ని ప్రదానం చేశారు. అంతకుముందు ఆశ్రమంలో లక్ష జప యజ్ఞం, రుద్ర యజ్ఞం, మహా మంగళ హారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వ హించారు. అనంతరం సాధు - సంతుల సమ్మేళనం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి మఠాధిపతులు, పీఠాధిపతులు, సాధు-సంతులు, భక్తులు భారీసంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రస్ట్ అధ్యక్షుడు అల్లాడి వీరేశం, ఉత్సవ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

# హుగ్గెల్లిలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**విద్యార్థులకు సన్మానం, హెల్మెట్ల పంపిణీ చేసిన సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి గ**
**జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీనాథ్**

**జహీరాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. ముందుగా సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమర వీరులకు నివాళులర్పించారు. ఈ వేడుకల సందర్భంగా సమాజానికి ఉపయోగపడేలా ఒక ఆదర్శవంతమైన కార్యక్రమాన్ని చేపట్టారు. ద్విచక్ర వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీనాథ్‌తో కలిసి సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాశీనాథ్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తద్వారా ప్రాణాపాయం నుంచి రక్షించుకోవచ్చని అవగాహన కల్పించారు. అనంతరం ఇటీవల వెలువడిన 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు గ్రామ విద్యార్థులను గ్రామ సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు శాలువాలు కప్పి అభినందించారు. విద్యార్థు లు భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు చదివి, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సర్పంచ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పేదల ప్రజల జీవితాల్లో వెలుగును నింపేందుకే ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలలు నెరవేర్చిందని ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ ఆలయంలో హుండీ చోరీ





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 2:** నారాయణఖేడ్ పట్టణంలోని వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు హుండీని ఎత్తుకెళ్లి ఆలయం సమీపంలోని వెంచర్ వెనుక భాగంలో పగులగొట్టి అందులోని నగదును దోచుకెళ్లినట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు.. ఆలయ కమిటీ బాధ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మంగళవారం ఉదయం ఆలయానికి వచ్చిన కమిటీ సభ్యులు హుండీ కనిపించకపోవడంతో పరిశీలించగా చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఆలయ కమిటీ బాధ్యులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలన నిర్వహించారు. దొంగలు హుండీని పడేసిన ప్రాంతాన్ని తనిఖీ చేయడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. ఆలయ కమిటీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తెలంగాణ అమరవీరుడు గార్లపల్లి యాదగిరి యాదిలో.. తెలంగాణ .!







**తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మాణం మొట్టమొదట కల్హే ర్ మండలంలోనే**

**కల్హే ర్. 2 .జూన్.ప్రజా జ్యోతి.**

సంగారెడ్డి జిల్లా లకు ప్రత్యేక స్థానం ఉంది తెలంగాణ సాధించడంలో జిల్లా ప్రత్యేక స్థానం ఉంది జిల్లాల నుంచి పదుల సంఖ్యల్లో అమరులైన అమరవీరులు ఉన్నారు వారిలో కొందరు మన ఆదర్శవంతులు మన తెలంగాణ కొరకు ప్రాణాలు అర్పించిన మహానుభావులు. తెలంగాణ అభివృద్ధి ద్వారా వారి ఆత్మలకు శాంతి కలిగించాలని ప్రతి ఒక్కరు కోరుకుందాం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో యువకులు, విద్యార్థులు తమ ప్రాణాలను తర్పణం చేశారు. వారి త్యాగాల పునాదులపై నేటి బంగారు తెలంగాణ రూపుదిద్దుకుంది. ఇందులో భాగంగా 2011 మలి దశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ వాసి గార్లపల్లి యాదగిరి త్యాగం మరువలేనిది. అమరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడం, వారి కుటుంబాలను ఆదుకోవడం మనందరి బాధ్యత్.

**తెలంగాణ కోసం ఇషాన్ రెడ్డి ఆత్మ బలిదానం**

తెలంగాణ ప్రకటనపై అప్పటి కేంద్రం కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ మెదక్ జిల్లాకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన ఇషాన్ రెడ్డి 2010లో ఉస్మానియా యూనివర్సిటీలో ప్రాణత్యాగం చేశారు. శ్రీకృష్ణ కమిటీ పేరుతో కేంద్రం కాలయాపన చేస్తోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు తెలంగాణ సాధన నిరసనల్లో చురుగ్గా పాల్గొన్న ఇషాన్ రెడ్డి బలిదానం, మలిదశ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రజల్లో తీవ్ర సెంటిమెంట్ను రగిల్చింది. కల్హేర్: నియోజకవర్గ తొలి అమరవీరుల స్థూపం ఇక్కడే!. కల్హే ర్ లోనే. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కల్హేర్ మండలం కీలక పాత్ర పోషించింది. నారాయణఖేడ్ నియోజకవర్గంలోనే మొట్టమొదటి అమరవీరుల స్థూపాన్ని ఈ మండలంలోని ఫతేపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేశారు. ఉద్యమ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచే ఈ స్థూపాన్ని అప్పటి ఉద్యమ నేత, ప్రస్తుత ఎమ్మెల్సీ కోదండరాం మరియు బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ ప్రాంతం ఉద్యమ కాలంలో అనేక చైతన్య కార్యక్రమాలకు వేదికగా నిలిచింది.. నాటి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న గుండు మోహన్ గుండు లక్ష్మణ్ గుండు నరేందర్ మహమ్మద్ ఖలీద్. అంజాన్. రహీమ్. చిన్న లక్ష్మణ్ ఫతేపూర్ చంద్రయ్య కుమ్మరి సాయిలు. వడ్ల శ్రీనివాస్ బేకరీ సాయిలు పోచబోయిన లక్ష్మయ్య కల్హే ర్.. ఎందరో మహానుభావులు తమ తెలంగాణ సాధించడానికి అసలు వారి కష్టాలను లెక్కచేయకుండా సాధించడంలో ముందుండి ఆనాటి ఉద్యమకారులకు ప్రోత్సహించారు అట్టివారికి నేడు జ్ఞాపకం చేయడం మన అదృష్టం వారి కలలను నిజం చేయడమే మన కర్తవ్యం.

## సదాశివపేటలో ఘనంగా 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 1వ వార్డు కౌన్సిలర్ ఫణి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, వార్డులోని పేద మహిళలకు ఈ చీరలను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా కౌన్సిలర్ ఫణి కృష్ణ మాట్లాడుతూ... గతంలోనూ మహిళల సంక్షేమానికి, నేతన్నల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని గుర్తుచేశారు. ఏ సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూరినా, ఆ పథకాల ఫలాలు ప్రతి పేద మహిళా ఇంటికి చేరేవరకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులుగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.?ఈ చీరల పంపిణీ కార్యక్రమం పూర్తిగా పారదర్శకంగా జరగాలని కోరుకుంటూ, చీరలను అందుకుంటున్న ఆడబిడ్డలందరికీ ఆయన తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల :** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ జాతీయ జెండాను మంగళవారం ఆవిష్కరించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేశారు.అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.పలువురు విద్యార్థులకు నోట్ బుక్ లు అందజేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,ఏవో రాంరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ప్రజల భద్రత,శాంతి పరిరక్షణ కోసం ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు,ఏ.ఓ పద్మ,సి.ఐ శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, రవీందర్, మొగిలి, రవి, ఆర్.ఐలు మధుకర్,సురేష్,ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాతవాహనలో మొదలైన మహిళా వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షలు-26

**వ్యాయామ విద్యతో మహిళలకు బంగారు భవిష్యత్తు : ఆచార్య ఉమేష్**

**కరీంనగర్** : కరీంనగర్ లో శాతవాహన విశ్వవిద్యాలయం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వ్యాయామ విద్య-2026 ప్రవేశ పరీక్షలను మూడవ రోజు విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మహిళలకు 100 మీటర్ల పరుగు పందెంతో పోటీలు ప్రారంభించి మాట్లాడుతూ మహిళలకు వ్యాయామ విద్య సువర్ణ అవకాశాలు కల్పిస్తుందని అనేక కళాశాలలో వ్యాయామ అధికారులుగా వారు సేవలందించవచ్చని మహిళల సీట్ల సంఖ్య పురుషులతో పోలిస్తే ఎక్కువని ఉపాధి అవకాశాలు కూడా చాలా మెరుగ్గా ఉన్నాయని మహిళా అభ్యర్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.సింథటిక్ ట్రాక్ నిర్మాణం పూర్తయినట్లయితే వచ్చే సంవత్సరం నుండి సాయంత్రం కూడా పరీక్షలు ఫ్లడ్ లైట్స్ వెలుగులో నిర్వహించుకోవడానికి వీలవుతుందని, అత్యాధునిక ట్రాక్ నిర్మాణం కొరకు కసరత్తులు ప్రారంభించామన్నారు. వ్యాయామ విద్య పరీక్షలలో ప్రతిభ చాటుతూ తెలంగాణ పీఈసెట్ 2026 కి అర్హత సాధించాలని కోరారు.వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షల కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ మాట్లాడుతూ అభ్యర్థులకు అన్ని సౌకర్యాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని ఉదయం 6:30 వరకు పరీక్షలు ప్రారంభమౌతాయని, చివరిరోజు కావడంతో ఆలస్యం కాకుండా రావాలని తెలిపారు.మూడవ రోజు బ్యాచిలర్ వ్యాయామ విద్యలో 495 దరఖాస్తు చేసుకోగా అందులో 368 మంది ప్రవేశ పరీక్షలో పాల్గొనగా 127 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని అలాగే డిప్లమా వ్యాయామ విద్యలో 186 మంది దరఖాస్తు చేసుకోగా 124 మంది పరీక్షలకు హాజరవుగా 62 మంది గైర్హాజరయ్యారని శారీరిక సామర్థ్య పరీక్షల్లో భాగంగా మహిళా అభ్యర్థులు 100 మీటర్లు, 400 మీటర్ల పరుగు, షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్ పోటీలు నిర్వహించామని శరీర నైపుణ్య పరీక్షలకు సంబంధించి ఫుట్ బాల్ , వాలీబాల్, ఖో ఖో,క్రికెట్ కబడ్డీ పరీక్షలు నిర్వహించి నైపుణ్య పరీక్షలను పూర్తి చేశారని తెలిపారు.ఈ వ్యాయామ విద్య పరీక్ష మూడవ రోజు శాతవాహన స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ నజీముద్దీన్ మునవర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా. కృష్ణ కుమార్, డాక్టర్ దీప్లా, డాక్టర్ జగన్, డా. సునిల్ రావు,ఆచార్య సునీల్ కుమార్, శాతవాహన పీడీ విజయ్ కుమార్,వివిధ విశ్వవిద్యాలయ వ్యాయామ అధికారులు, వ్యాయామ శిక్షకులు పాల్గొని పరీక్షలను నిర్వహించారు.

## కరీంనగర్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**కరీంనగర్** : అభివృద్ధిలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించిన అధికారిక వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, తెలంగాణ ఉద్యమకారులు, స్వాతంత్ర్య సమరయోధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ప్రజలనుద్దేశించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

# కల్వ ర్ మండలవ్యాప్తంగా ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు.





**కల్వ ర్.2.జూన్. ప్రజా జ్యోతి** తహసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన కే.శివ శ్రీనివాస్.

మండల పరిషత్ పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హరి నందన్ రావు... కలహర్ గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ కోడి గంగారం మరియు ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ జండావిష్కరణ చేసి నాటి అమరవీరులు చేసిన త్యాగాల గురించి నేటి యువకులు పూర్తిగా తెలుసుకోవాలని వారి యొక్క త్యాగాల వల్లనే మనం తెలంగాణ సాధించుకున్నామని కోడి గంగారం సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ పెరుమాళ్ళ మహేష్ తెలిపారు. మండల మండల రిసోర్స్ అభివృద్ధి కార్యాలయంలో ఎంఈఓ బోర సురేష్. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జేబా. డాక్టర్ అనిల్ రెడ్డి.. జాతీయ జెండాను ఎగరవేసి రాష్ట్ర సాధనలో పారామెడికల్ డాక్టర్ల యొక్క కృషి వాళ్ళు చేసిన త్యాగాలను గురించి తన సిబ్బందితో సహా వివరించడం జరిగింది.. కల్హేర్ మండలవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు. వారు మాట్లాడుతూ.. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కల్హేర్ మండలం పోషించిన ప్రముఖ పాత్రను, ఆనాటి ఉద్యమ ఘట్టాలను, అమరవీరుల త్యాగాలను గౌరవంగా గుర్తుచేసుకున్నారు.. నేటి యువతీ యువకులు నాడు 1972 నుంచి తెలంగాణ సాధించే వరకు తెలంగాణ కొరకు అమరవీరులైన ప్రతీ తెలంగాణ యువజనకి నమస్కరించి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించుచున్నారు నేను నా దేశం నా రాష్ట్రం నా ఊరు అభివృద్ధి కొరకు కృషి చేయాలని ప్రతి ఒక్క యువతి యువకులు కంకణ బద్ధులై రాష్ట్ర అభివృద్ధి కొరకు తోడ్పడగలరని ప్రతి ఒక్కరు కోరుచున్నారు.

# తెలంగాణ ప్రభుత్వం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్

**– 2026"ను అమలులోకి తీసుకురావడం అభినందనీయం హర్షం వ్యక్తం చేసిన అడ్వకేట్ల సంఘం**

**కల్వ ర్. 2.జూన్. ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రం కొరకు అమరవీరులైన అడ్వకేట్ల సోదరులకు దక్కిన గొప్ప గౌరవం ప్రొటక్షన్ అడ్వకేట్ యాక్ట్ 2026. తెలంగాణ రాష్ట్రంలోని అడ్వకేట్ సోదరులకు అందించిన ప్రత్యేక గౌరవాన్ని అందించిన తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతున్నారు. , అడ్వకేట్ మహమ్మద్ నబీల్ అలీ, హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేస్తున్నాను. న్యాయవాదులు రాజ్యాంగ పరిరక్షణలో, న్యాయ వ్యవస్థ బలోపేతంలో మరియు ప్రజలకు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తారు. తమ విధుల నిర్వహణలో న్యాయవాదులు ఎదుర్కొనే బెదిరింపులు, ఒత్తిళ్లు మరియు ఇతర ఇబ్బందుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయం. ఈ చట్టాన్ని అమలు చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ న్యాయ శాఖ మంత్రి గారికి మరియు తెలంగాణ ప్రభు త్వానికి న్యాయవాదుల తరఫున నా ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేస్తున్నాను. ఈ చట్టం న్యాయవాదులు నిర్భ యంగా, స్వతం త్రంగా తమ విధులను నిర్వర్తిం చేందుకు దోహద పడటమే కాకుండా, న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తుంది. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ – 2026 సమర్థ వంతంగా అమలవుతూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని ఆశిస్తున్నాను. అడ్వకేట్ మహమ్మద్ నబీల్



అలీ హైకోర్టు న్యాయవాది హైదరాబాద్, తెలంగాణ

# కల్హేర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన!





మండల ప్రత్యేక అధికారి. అనిల్.

ఉపాధి హామీ పనుల్లో మొదటి స్థానంలో మండల కేంద్రం కల్హే ర్

కల్హే ర్ ఎంపీడీవో హరి నందన్ రావు ఆధ్వర్యంలో

**కల్హే ర్. 2.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ మండలంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల వివరాలను సంగారెడ్డి జిల్లా నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి పరిశీలించారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇంటి అవకాశాన్ని కూలీలు ఉపయోగించుకోవాలని. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ మొదటి స్థానంలో ఉంది. కూలీలకు ఉపాధి కల్పించడంలో ముందుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కూలీలకు 307 రూపాయలు వచ్చే విధంగా ఖచ్చితమైన కొలతల ద్వారా వారికి లాభాలు చేకూర్చాలని స్థానిక ఫీల్డ్ ఆఫీసర్లకు అక్కడ ఉన్న ఉన్నతాధికారులకు తెలిపారు ఏ కూలీ కూడా నష్టపోకుండా ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ కూలి కల్పించాలని వికలాంగులు వేసవికాలం వర్షాకాలంలో గమనించి వారికి తగ్గిన సౌకర్యాలు కల్పించి తెలిపారు. ఉపాధి హామీ వలన కలుగు లాభాలు గురించి మరియు ఘన వ్యర్థ నిర్వహణ గురించి పారిశుద్ధ్యం మురుగు కాలువల నీళ్లు. మంచినీటి సౌకర్యం ప్రతి ఇంటికి వచ్చేటట్లు ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక సర్పంచ్ తో గాని ప్రత్యేక అధికారి అయిన పంచాయతీ సెక్రెటరీ గాని ఎంపీడీవో ఆయన గారికి సంప్రదించి తమ సమస్యలను తెలియజేయగలరని కల్హే ర్ మండల ఎంపీడీవో హరి నందన్ రావు తెలిపారు. ఉపాధి హామీ సిబ్బందికి కూలీలకు తగు సూచనలు చేసినారు.మండల ప్రత్యేక అధికారి అనిల్., మండల అభివృద్ధి అధికారి హరినందన్, మండల పంచాయతీ అధికారి క్రిష్ణ కుమార్,. ఏ. పి. ఓ. కృపానందం.పంచాయతీ కార్యదర్శి క్రిష్ణ చారి మరియు ఉపాధి హామీ సిబ్బంది. గ్రామ సర్పంచ్ కోడి గంగారం. ఉపసర్పంచ్ పెరుమాళ్ళ మహేష్. పంచాయతీ పాలకవర్గం. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రఘువీర్ మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు...

# అమరవీరుల ఆశయాల దిశగా తెలంగాణ ప్రస్థానం







సంగారెడ్డిలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రభుత్వ ధ్యేయమన్న మంత్రి దామోదర రాజనర్సింహా

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి 12 ఏళ్లు పూర్తైన సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం మంగళవారం పండుగ వాతావరణాన్ని తలపించింది. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవం, అభివృద్ధి సంకల్పాలకు ప్రతీకగా నిలిచాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించిన మంత్రి, తెలంగాణ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన సూత్రాలతో పాలన సాగిస్తోందని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా ఎదుగుతోందని, ఈ అభివృద్ధి యాత్రలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి ఘనంగా సన్మానిం చారు. ఉద్యమ వీరుల త్యాగాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, వారి కలలను సాకారం చేయడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. అంతకుముందు ఐబీ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి నివాళులర్పించారు.వేడుకల్లో సంక్షేమ పథకాల పంపిణీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 768 స్వయం సహాయక సంఘాలకు రూ.69.19 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను మంత్రి అందజేశారు. అలాగే దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందనే సందేశాన్ని చాటిచెప్పారు. పీఎం శ్రీ పాఠశాలల వేసవి శిబిరాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రధానోపాధ్యాయులను సన్మానిం చడం ద్వారా విద్యా రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత మరోసారి స్పష్టమైంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించిన మంత్రి, ప్రజలకు అందుతున్న సేవలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అభివృద్ధి, సమానత్వం, సంక్షేమం వైపు రాష్ట్రం సాగిస్తున్న ప్రస్థానానికి ప్రతీకగా నిలిచిందని ఈ వేడుకలు చాటిచెప్పాయి.

## డాలస్‌లో మహాత్మాగాంధీ స్మారక స్థలిని సందర్శించిన కోమటి జయరాం

జాతిపితకు ఘన నివాళులు

డాలస్: ఉత్తర అమెరికాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన కోమటి జయరాం... తొలిసారిగా అర్వింగ్ (డాలస్) లోని జాతిపిత మహాత్మా గాంధీ స్మారక స్థలిని సందర్శించారు. ఈ సందర్భంగా పూజ్య బాపూజీకి పుష్పాంజలి ఘటించారు. మహాత్మా గాంధీ మెమోరియల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర, గవర్నెన్స్ బోర్డు సభ్యులు అనంత్ మల్లవరపు... జయరాంకు స్వాగతం పలికి జ్ఞాపికతో సత్కరించారు. ప్రముఖ వ్యాపారవేత్త రామ్ గుళ్ళపల్లి, పలువురు ప్రవాస భారతీయులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ.. "పుష్కర కాలం పూర్తి చేసుకుంటున్న ఇక్కడి గాంధీజీ స్మారకస్థలి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా వివిధ పార్టీల రాజకీయ నాయకులు సందర్శించిన ఒక స్ఫూర్తి దాయకమైన యాత్రాస్థలంగా పేర్కొన్నారు. ప్రవాస భారతీయుల ఐక్యతకు ఈ మహాత్మా గాంధీ మెమోరియల్ ఒక నిలువెత్తు నిదర్శనమని, ఈ మహాత్మర్యాన్ని సాకారం చెయ్యడంలో విశేష కృషి సల్పిన గాంధీ మెమోరియల్ ఛైర్మన్ డా. ప్రసాద్ తోటకూర, వారి కార్యవర్గ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజునే అమరవీరుల స్థూపాన్ని నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటు

ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు

తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిన దుండిగల్ అమరవీరుల స్థూపాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వంటి అత్యంత పవిత్రమైన రోజున కూడా అమరవీరుల స్థూపాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో, ఉద్యమకారులతో కలిసి స్వయంగా స్థూపాన్ని నీటితో శుభ్రం చేసి అమరవీరులకు పుష్పాంజలి ఘటించినట్లు తెలిపారు.×తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన రోజునే అమరవీరుల స్మారక స్థూపం నిర్లక్ష్యానికి గురికావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున కూడా అమరవీరుల స్థూపాన్ని పట్టించుకోకపోతే మరెప్పుడు పట్టించుకుంటారు? తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఇదేనా ప్రభుత్వం ఇచ్చే గౌరవం? అని శంభీపూర్ రాజు ప్రశ్నించారు.×అమరవీరుల స్థూపాల సంరక్షణను విస్మరించడం అంటే కేవలం ఒక నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడం కాదు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని, అమరవీరుల త్యాగాలను, ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని అవమానపరచడమేనని మండిపడ్డారుతెలంగాణ ఉద్యమ చరిత్రను, అమరవీరుల త్యాగాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇకనైనా నిర్లక్ష్య వైఖరిని వీడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అమరవీరుల స్థూపాల సంరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.×తెలంగాణను సాధించిన అమరవీరుల త్యాగాలను మరచిపోయే ప్రభుత్వాలను చరిత్ర ఎన్నటికీ క్షమించదని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హెచ్చరించారు.

## ఉద్యోగుల జీతాలను దారిదోపిడీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం

**హైద్రాబాద్ :** రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందన్న నెపంతో, దాన్ని నింపుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలను దారిదోపిడీ చేస్తోందని తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రభా గౌడ్ మండిపడ్డారు.పార్టీ రాష్ట్ర కార్యాలయం మీడియా సమావేశం లో మాట్లాడుతూ బీజేపీ ఉద్యోగుల హెల్త్ కార్డులకు వ్యతిరేకం కాదని, కానీ దానికి ఒక సరైన ప్రణాళిక ఉండాలని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ మలి దశ ఉద్యమకారునికి ఘన సన్మానం

**తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుడికి అరుదైన గౌరవం**
**నర్ర భీమ్‌రాజ్ పై మండలంలో తొలి ఉద్యమ కేసు**
**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక సన్మానం**
**ఉద్యమ స్ఫూర్తిని గుర్తించిన జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రి యాజమాన్యం**

**అందోలు, (ప్రజాజ్యోతి):** తెలంగాణ మలి దశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన ఉద్యమకారుడు నర్ర భీమ్‌రాజ్‌కు జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఘన సన్మానం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నర్ర భీమ్‌రాజ్ 2009లో జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏబీవీపీ నాయకుడిగా ఉంటూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. ఆ సమయంలో జరిగిన ఉద్యమ కార్యక్రమాల నేపథ్యంలో ఆయనపై కేసు నమోదు కాగా, మండలంలో నమోదైన తొలి తెలంగాణ ఉద్యమ కేసుగా అది గుర్తింపు పొందింది. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఐదేళ్ల తర్వాత ఆ కేసు కొట్టివేయబడింది. ప్రస్తుతం జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో శానిటేషన్ విభాగంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న నర్ర భీమ్‌రాజ్‌ను తెలంగాణ ఉద్యమకారుడిగా గుర్తించి ఆస్పత్రి యాజమాన్యం ప్రత్యేకంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ అశోక్, డాక్టర్ దివ్యజ్యోతి, డాక్టర్ చంద్రశేఖర్, నర్సింగ్ సూపరింటెండెంట్ సునంద, సెల్వారాణి, రవీందర్, నాగరాజు, దామ్లా తదితరులు మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్ర భీమ్‌రాజ్ మాట్లాడుతూ..



తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర పోషించడం గర్వంగా ఉందన్నారు. ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందని, తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడి త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రగతి పథంలో ముందంజ






**అవతరణ దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి**

**అందోల్, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అందోలు–జోగిపేట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఎన్నో త్యాగాలు, పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని అన్నారు. అందోలు–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. యువత ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, విద్యా రంగ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను కొనసాగించడమే వారికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్

**హైదరాబాద్ :** పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. భారతదేశ చిత్రపటంలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని అంటున్న ముఖ్యమంత్రి ఏం చేస్తారో ప్రజలకు చెప్పాలి. మరి అద్భుతమైన సెక్రటేరియట్, అమరవీరుల స్థూపం, 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ లను తొలగిస్తారా? లేకుంటే యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా రాష్ట్రాన్ని మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టును కూలుస్తారా? తెలంగాణ చరిత్ర ఉన్నంత వరకు కేసీఆర్ ఆనవాళ్ళు ఉంటాయి. కాయకష్టం చేసి రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయలేని, కనీసం గోనె సంచులు కూడా అందించలేని స్థితిలో అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు పండబెట్టి తొక్కే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

## హత్య కేసు... నలుగురు నిందితులు అరెస్ట్

**సికింద్రాబాద్ :** మల్కాజిగిరి కమిషనరేట్, మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన హత్య కేసును పోలీసులు 24గంటల్లోనే ఛేదించారు. ప్రధాన నిందితుడు పంగ సాయి అఖిల్ తో పాటు మొత్తం నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి తెలిపారు. మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ మృతుడు శ్రవణ్ కుమార్ తన తండ్రితో కలిసి వేడుకలకు డెకరేషన్ పనులు నిర్వహించేవారు. వీరి ఇంటి ముందే ఉండే నిఖిల్ బీటెక్ రెండవ సంవత్సరంలోనే చెడు సహవాసం, దుర్వ్యసనాలకు అలవాటు పడి తన చదువుకు స్వస్తి పలికాడు. జులాయిగా తిరుగుతూ గంజాయికి సైతం అలవాటు పడ్డాడు. శ్రవణ్ సోదరిని పలు మార్లు వేధింపులకు గురి చేశాడు. ఈ విషయం తెలుసుకొని శ్రవణ్ నిఖిల్ ను పలుమార్లు మందలించడం జరిగింది. ఆదివారం శ్రవణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి తీర్థ యాత్రకు వెళ్లి రాత్రి ఇంటికి చేరుకున్నారు. అదే సమయంలో శ్రవణ్ సోదరిని మరొక్కసారి వేధించడం, దూషించడం చేయడంతో శ్రవణ్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు నిఖిల్ తో గొడవ పడ్డారు. అక్కడి నుండి నిఖిల్ వెళ్లిపోవడం జరిగిందన్నారు. 11.45గం. ల సమయంలో అక్కడికి వచ్చిన శ్రవణ్ విషయం తెలియడంతో నిఖిల్ ను మందలించడం అతడు ఉన్న చోటుకు వెళ్లాడు. అప్పటికే చేతిలో కత్తి పట్టుకొని తన స్నేహితులతో కలిసి వేచిఉన్న నిఖిల్ శ్రవణ్ పై విచక్షణారహితంగా దాడి చేసినట్లు తమ విచారణలో తేలిందన్నారు. 8కత్తి పోట్లతో తీవ్ర రక్తస్రావమైన శ్రవణ్ కుమార్ స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు హుటాహుటిన గాంధీ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 5గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని చెప్పారు. శ్రవణ్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఇన్ స్పెక్టర్ వెంకటేష్ నోముల ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి 24 గంటల్లోనే కేసును ఛేదించినట్లు వెల్లడించారు. కాలనీలు, బస్తీలతో తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఉన్నదని తెలిపారు. గ్రూపులుగా ఏర్పడి గంజాయి, మత్తు పానీయాలకు అలవాటు తమ బంగారు భవిష్యత్ ను యువత నాశనం చెదుకుంటుందని అన్నారు. ఇటువంటి ఘటనలు, సందర్భాలు తమ దృష్టికి వచ్చిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని సూచించారు.